నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

17 వ వసంతంలోకి

బుధవారం 31 జనవరి 2024




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

## ప్రతి పల్లె... అభివృద్ధికి ప్రతీక





**అమీన్ పూర్ మండలంలో 5.72 కోట్ల లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం**

**: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

అమీన్ పూర్ మేజర్ న్యూస్ ; దశాబ్ది కాలంలో పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దడంతో పాటు, పార్టీలకు అతీతంగా అన్ని గ్రామ పంచాయతీలకు సమానంగా నిధులు కేటాయించామని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

వివరాలు 2లో

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య..!

**రామేశ్వరం బండ గ్రామంలో నూతన పాఠశాల భవనం, సిసి రోడ్లు ప్రారంభోత్సవం**

**: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



వివరాలు 3లో

## పీకేఆర్ ట్రస్ట్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుండె మరియు జనరల్ ఉచిత వైద్య శిబిరం



వివరాలు 3లో

## ముఖ్యమంత్రి సహకారంతో.... మెదక్‌కి అభివృద్ధి చేస్తా

**-మెదక్ ఎమ్మెల్యే డా: మైనంపల్లి రోహిత్ రావు,**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక మున్సిపల్ కార్యాలయం లో సాధారణ సర్వసభ్య సమావేశం లో ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే డా మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు.



వివరాలు 2లో

## కంకర పరిచారు డాంబర్ మరిచారు..!

**బండ జాతరకు వేళాయే.. జనానికి తప్పని తిప్పలు**





సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో రింగ్ రోడ్డు నిర్మాణ పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. నెల రోజుల కిందట పాత డాంబర్ రోడ్డును తవ్విన కాంట్రాక్టర్లు దాని స్థానంలో కొత్త రోడ్డును నిర్మించడం మరిచి, కంకర పరిచి వదిలేసారు. సిద్దిపేట నుండి గ్రామంలోకి వచ్చే మార్గం లో కాంట్రాక్టర్ కిలో మీటరుకు పైగా తారు రోడ్డు తొలగించి కంకర పరవగా, ఇప్పుడు చేతులెత్తేయడంతో తమకు ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గం గుండా నిత్యం 20 గ్రామాల నుంచి ప్రజలు పలు రకాల వాహనాలపై రాకపోకలు సాగిస్తుంటారు. ఈ కంకర పరిచిన రోడ్డుపై ద్విచక్ర వాహనాదురులు వెళ్లాలంటే అక్కడ వెలువడుతున్న దూమ్ముతో ఇబ్బందిగా మారడంతో పాటు, వాహనాలు పట్టుతప్పి క్రింద పడిపోతూ గాయాల పాలవుతున్నారు. వారం రోజుల్లోనే పుల్లూరు బండలక్ష్మి నరసింహ స్వామి జాతర జరగనుండగా, ఈ జాతర కు ఇతర జిల్లాల నుండి కూడా లక్షల మంది తరలి రానుండగా, వాహనదారులకు ఇబ్బందులు తప్పేలా లేవు. ఈ విషయంపై సంబంధిత అధికారులు,కాంట్రాక్టర్ వెంటనే స్పందించి పనుల పూర్తికి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌ను... సందర్శించిన కమిషనర్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఏ జిల్లాలో లేని విధంగా సిద్దిపేట జిల్లాలో పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ను అద్భుతంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మించడం జరిగిందని పోలీస్ కమిషనర్ అనురాధ కొనియాడారు. మంగళ వారం రోజున సిద్దిపేట పట్టణం పొన్నాల గ్రామ శివారులో ఉన్న పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ను సందర్శించారు.

వివరాలు 2లో

## మున్సిపల్ కార్మికులను సన్మానించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్/సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళ వారం రోజున హుస్నాబాద్ లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మున్సిపల్ కార్మికులను సన్మానించి, దుప్పట్లు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణం రానున్న రోజుల్లో స్వచ్ఛతలో ముందు ఉండాలని కోరారు.స్వచ్ఛ హుస్నాబాద్ గా మార్చాలని కార్మికులను, పట్టణ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మరియు మునిసిపల్ చైర్మెన్,వైస్ చైర్మన్,మునిసిపల్ కౌన్సిలర్స్ ప్రజా ప్రతినిధులు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



సూర్య

బుధవారం 31
జనవరి 2024

### ముఖ్యమంత్రి సహకారంతో....

# మెదక్‌కి అభివృద్ధి చేస్తా



మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ మున్సిపాలిటీలో పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మనుషులకు , కోతులకు ఎవరికి ఇబ్బంది లేకుండా, కోతులను క్షేమంగా అడవిలో వదిలి వెళ్లి రావాలని అధికారులకు తెలిపారు. ముఖ్య మంత్రి సహకారం తో నియోజకవర్గన్ని,మెదక్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్మన్ చంద్రపాల్, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్,కౌన్సిలర్స్ లు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి పల్లె...

# అభివృద్ధికి ప్రతీక

మొదటిపేజీ తరువాయి...

అమీన్ పూర్ మండల పరిధిలోని పటేల్ గూడ, కిష్టారెడ్డిపేట, ఐలాపూర్, గండిగూడెం, దాయార, వడక్పల్లి గ్రామాలలో ఐదు కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్లు, యూజీడీలను ప్రారంభించారు. 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఐలాపూర్ గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి వేలకోట్ల రూపాయల నిధులు కేటాయించడంతోపాటు ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. పెండింగ్ పనులు పూర్తి చేయడానికి నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ దేవానంధం, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, పంచాయతీరాజ్ డి ఈ సురేష్, ఆయా గ్రామాల సర్పంచులు మల్లేష్, నితీశా శ్రీకాంత్, పట్నం నర్సమ్మ, భాస్కర్ గౌడ్, లలిత మల్లేష్, కృష్ణ, రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కంకర పరిచారు

# డాంబర్ మరిచారు..!

### బండ జాతరకు వేళాయే..

## జనానికి తప్పని తిప్పలు

మొదటిపేజీ తరువాయి...

సిద్దిపేట నుండి గ్రామంలోకి వచ్చే మార్గం లో కాంట్రాక్టర్ కిలో మీటరుకు పైగా తారు రోడ్డు తొలగించి కంకర పరవగా, ఇప్పుడు చేతులెత్తేయడంతో తమకు ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గం గుండా నిత్యం 20 గ్రామాల నుంచి ప్రజలు పలు రకాల వాహనాలపై రాకపోకలు సాగిస్తుంటారు. ఈ కంకర పరిచిన రోడ్డుపై ద్విచక్ర వాహనాదురులు వెళ్లాలంటే అక్కడ వెలువడుతున్న దుమ్ముతో ఇబ్బందిగా మారడంతో పాటు, వాహనాలు పట్టుతప్పి క్రింద పడిపోతూ గాయాల పాలవుతున్నారు. వారం రోజుల్లోనే పూల్లురు బండలక్ష్మి నరసింహ స్వామి జాతర జరగనుండగా, ఈ జాతర కు ఇతర జిల్లాల నుండి కూడా లక్షల మంది తరలి రానుండగా, వాహనదారులకు ఇబ్బందులు తప్పేలా లేవు. ఈ విషయంపై సంబంధిత అధికారులు,కాంట్రాక్టర్ వెంటనే స్పందించి పనుల పూర్తికి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## లక్డారం క్రషర్లలో సర్వేకు దిగిన అధికారుల బృందం..!



పటాన్ చెరు రూరల్,మేజర్ న్యూస్.; లక్డారం గ్రామ క్రషర్ల, క్వారీల యజమానులు నిబంధనలకు విరుద్దంగా తమ సంస్థలను నిర్వహిస్తున్నట్లు అందిన ఫిర్యాదులతో జిల్లా మంత్రి, కలెక్టర్ తో కలిసి విచారణ కమిటీ వేసిన విషయం పాఠకులకు విధితమే.కాగా సంగారెడ్డి ఆర్.డి.ఓ రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు సర్వేకు ఓ కమిటీని వేసి సర్వే నిమిత్తం మంగళవారం లక్డారం గ్రామ క్రషర్ల వద్ద సర్వే డి.ఐ బాలరాజు ఆధ్వర్యంలో 5 బృందాలను విభజించి ఒక్కో క్రషర్ వద్ద సర్వే నిర్వహించారు. అనంతరం హద్దులు నిర్దేశించారు.ఈ సందర్భంగా సర్వే డి.ఐ బాలరాజు మాట్లాడుతూ సంగారెడ్డి ఆ.ర్డి.ఓ రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు సర్వే నిర్వాహసకు వచ్చామని ఈ సర్వే రెండు రోజులు నిర్వహిస్తామని అన్నారు. ఈ సర్వేలో రెవెన్యూ, మైనింగ్ శాఖకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.సర్వే నివేదికలను ఉన్నతాధికారి కి అందజేస్తామని అన్నారు. ఈ సర్వేకు జిన్నారం, అమీన్పూర్,కంది మండలాల సర్వే అధికారులు పాల్గొన్నారు. ఈ సర్వేలో ఆర్.ఐ రంగయ్య,ఆర్.ఐ కాజా, శ్రీరామరాజు,యాదయ్య, సర్వేయర్లు పునర్వసు, ఆనంద్ కుమార్, వెంకటేశ్వర్లు,రామచంద్ర, సాయికిరణ్,శ్రీనివాస్, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు నడిపేవారు నిబంధనలు పాటించాలి..!

### : సి.ఐ ప్రవీణ్ రెడ్డి.



పటాన్ చెరు,రూరల్ మేజర్ న్యూస్ : వాహనాలు భారీ.వాహనాలు నడిపేవారు కచ్చితంగా నిబంధనలు పాటించాలని పటాన్ చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధి లక్డారం గ్రామ చౌరస్తా వద్ద క్రషర్లలో నడుపుతున్న వాహన డ్రైవర్లను,వాహన యజమానులను పిలిపించి నిబంధనల గురించి వారికి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు వాహనాలలో నిబంధనల మేరకు సరుకు రవాణా చేసుకోవాలని అన్నారు.వాహనాలలో నుంచి దుమ్ము,ధూళి రాకుండా టార్పన్లు వాడాలని సూచించారు. వాహనం నడిపే సమయంలో డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించరాదని ఒకవేళ ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే కటిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.మద్యం మత్తులో వాహనాలు నడిపి అమాయకుల కుటుంబాలను రోడ్డుపాలు చేయరాదని ఇతవు పలికారు.పోలీస్ వ్యవస్థ 24 గంటలు ప్రజల శ్రేయస్సు కొరకు నిర్విరామంగా సేవ చేస్తుంది అని అన్నారు. తమ సూచనలు ప్రజల శ్రేయస్సు కొరకేనని గుర్తించాలని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత పశ్చాత్తాప పడితే లాభం ఉండదని,వాహనాలు నడిపే సమయంలోనే జాగ్రత్తగా నిబంధనల ప్రకారం నడిపితే అందరూ బాగుంటారని అన్నారు. లక్డారం చౌరస్తాలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున త్వరలో ఆ కూడలిలో సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు పటాన్ చెరువు ఎస్సై లక్ష్మయ్య.ఏఎస్ఐ రాజేందర్ రెడ్డి,వీరితో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌ను...

# సందర్శించిన కమిషనర్



మొదటిపేజీ తరువాయి...

ఈ సంద్భంగా ఆమె మాట్లాడుతూ మెయింటెనెన్స్ బాగా ఉందని ఏ చిన్న రిపేర్ వచ్చిన వెంటనే బాగు చేయించాలని వెల్ఫేర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ధరణి కుమార్ కు సూచించారు. పోలీస్ వెల్ఫేర్ లో భాగంగా పోలీస్ కన్వెన్షన్ సెంటర్ నుండి వచ్చే ఆదాయంలో ఇప్పటివరకు 64 మంది పోలీస్ అధికారులకు సిబ్బందికి కలసి 32,30,000/- లక్షల రూపాయలు వెల్ఫేర్ లోన్ ఇవ్వడం జరిగిందన్నారు. విధి నిర్వహణలో ఉన్న ప్రతి పోలీస్ అధికారి యొక్క వెల్ఫేర్ కు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ను పెళ్లిలకు పేరంటాలకు ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం సిద్దిపేట పట్టణం పెద్ద కోడూర్ గ్రామ శివారులో ఉన్న సిఏఆర్ హెడ్ క్వార్టర్ ను సందర్శించి ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు తదనంతరం ఆయుధాల రూమ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ల ఆఫీసులు, డాగ్ కెనాల్ రూమ్స్, బీడీటీమ్ రూమ్, ఎంటీ సెక్షన్ రూమ్, లను పరిశీలించారు. ఆయుధాల గదిలో ఉన్న తుపాకులను పరిశీలించారు. ప్రతి ఆఫీసును సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో ఉన్న ప్రతి సెక్షన్ ను ఆహ్లాదకరమైన వాతావరణంలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మరియు అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచే అధికారులకు సిబ్బందికి రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీలు రాంచందర్ రావు, సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, రాజేష్, ధరణి కుమార్, ప్రసాద్, రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్లు సాయి చరణ్, రోహిత్, వెంకట్ రమణ రంజిత్, బాలకృష్ణ, సురేష్, పుష్ప, మరియు ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 31
జనవరి 2024

## పీకేఆర్ ట్రస్ట్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుండె మరియు జనరల్ ఉచిత వైద్య శిబిరం









నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల్ పీకేఆర్ ట్రస్ట్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుండె మరియు జనరల్ ఉచిత వైద్య శిబిరనీ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి మెగా హెల్త్ క్యాప్లో వికలాంగులకు వీల్ చైర్స్ ను అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి సతీమణి అనుపమ రెడ్డి మంగళవారం పోతనపల్లి మాధ్వార్ గ్రామంలో ప్రచారం చేస్తుండగా మద్వార్ గ్రామం భవాని పోతనపల్లి గ్రామం ఉప్పరి సాయమ్మ వాళ్లను చూసి వాళ్లు నడవలేని పరిస్థితిలో ఉండడంతో గుర్తుంచుకొని వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తోపాజి అనంత కిషన్ మరియు వాసవి క్లబ్ మాజీ గవర్నర్ జూకంటి లక్ష్మి గుప్తా సౌజన్యంతో వీల్ చేర్పులను వాళ్ళిద్దరికీ ఇవ్వడం జరిగింది వారికీ అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డా.పట్లోళ్ల సంజీవ రెడ్డి సతీమణి అనుపమ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి ఆసుపత్రి బృందం సచిన్ పాటిల్ శ్రీకాంత్ అల్ల బకాష్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాకు ఈ సెక్రటరీ వద్దు..!

### గ్రామ సమస్యలు పట్టించుకోని అధికారి మాకు వద్దు కొత్తపల్లి గ్రామ ప్రజలు



టేక్మాల్ మేజర్ న్యూస్ ; మండల పరిధిలోని కోరంపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ గత కొన్ని నెలల నుండి కొత్తపల్లి ఆమ్లెట్ విలేజ్ లో నెలకొన్న సమస్యలపై పలుమార్లు చెప్పిన పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు ఇదే విషయంపై మంగళవారం నాడు మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కి సెక్రటరీ వ్యవహరిస్తున్న తీరుపై వివరించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది గ్రామంలో ఎక్కడ చూసినా నల్ల పైప్ లైన్ లీకేజీలు మురికి



కాలువలు వీధి దీపాలు లేవని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోనటువంటి పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ పై చర్యలు తీసుకొని మా సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామంలో ముఖ్యంగా నల్ల పైపు లీకేజీలపై చర్య తీసుకొని పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తులు చేపట్టాలని వీధి దీపాలు పెట్టించాలని ఎంపీడీవో గారిని కోరడం జరిగింది వినతి పత్రం ఇస్తున్న దృశ్యం గ్రామ ప్రజలు సంజీవులు కిషన్ మల్లేశం సాయిబాబా లింగం వేణు వెంకటేశం సుధాకర్ ప్రభాకర్ గ్రామ ప్రజలు ఉన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

### రామేశ్వరం బండ గ్రామంలో నూతన పాఠశాల భవనం, సిసి రోడ్లు ప్రారంభోత్సవం

### : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలకు అధునిక వసతులతో కూడిన భవనాలు నిర్మిస్తున్నామని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు మండలం రామేశ్వరం బండ గ్రామంలో ఒక కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం, 60 లక్షల రూపాయలతో వీకర్ సెక్షన్ కాలనీలో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మన ఊరు మనబడి ద్వారా ప్రభుత్వ విద్య





వ్యవస్థలో సమూల మార్పులు తీసుకుని రావడం జరిగిందని తెలిపారు. సరిపడా సిబ్బంది, ఆధునిక వసతులు కల్పిస్తున్న నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ధరణి అంతిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, దశరథరెడ్డి, వెంకట్రెడ్డి, గ్రామ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితకు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని గాంధీ థీమ్ పార్కులో గల గాంధీ మహాత్ముడి కాంస్య విగ్రహానికి శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు. మహనీయులు భౌతికంగా గతించినప్పటికిని వారు చూపిన మార్గం, అనుసరించిన విలువలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాయకంగా నిలుస్తాయని అన్నారు. నేటికీ ప్రపంచంలోని ప్రతి దేశంలో గాంధీ చూపిన మార్గాన్ని అనుసరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ దాస్ కరంచంద్ గాంధీ వర్ధంతిలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం కేంద్రంలో స్వర్గీయ పీకేఆర్ స్వగృహంలో మోహన్ దాస్ కరంచంద్ గాంధీ వర్ధంతిలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించన డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి రెడ్డి అక్టోబరు 2,1869?జనవరి 30,1948 ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు సత్యము అహింసలు గాంధీజీ నమ్మే సిద్ధాంత మూలాలు సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని అయుధాలు కొల్లాయి కట్టి చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ కులాలూ ఒకటే అని చాటారు మహాత్మ గాంధీజీ అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించిన ప్రొఫెసర్ రితేష్ ఠాకూర్




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : డిపార్ట్మెంట్ అఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)-సిద్దిపేట వారి ఆధ్వర్యంలో మంగళ వారం రోజున కంప్యూటర్స్ విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించారు.ప్రముఖ ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల లోని ప్రొఫెసర్ రితేష్ ఠాకూర్ సైబర్ సెక్యూరిటీ పై విస్తృత ఉపన్యాసం చేశారు. ప్రస్తుతము, సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ గురించి తన ఉపన్యాసంలో వివరించారు. విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ పైన పూర్తి అవగాహన కల్పించి. వారికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ ని సైబర్ అటాక్స్ నుంచి ఎలా కాపాడుకోవాలో వివరించడం జరిగినది. అంతేకాకుండా సైబర్ సెక్యూరిటీ కి సంబంధించిన నాలెడ్జ్ ని సంపాదించుకోవడం ద్వారా పొందగలిగే మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు గురించి వివరించడం జరిగింది . విద్యార్థులు వారి వారి సందేహాలను ఈ విస్తృత ఉపన్యాసంలో అడిగి తెలుసుకున్నారు. ఈ విస్తృత ఉపన్యాసంలో డిపార్ట్మెంట్ విభాగ అధిపతి డాక్టర్ జి శ్రీనివాస్ రెడ్డి, పరీక్షల విభాగాధిపతి డాక్టర్ గోపాల సుదర్శనం ,కళాశాల ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ సిహెచ్ ప్రసాద్ ,డిపార్ట్మెంట్ అధ్యాపకులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ఘనంగా డాక్టర్ పి.కృష్ణ కాంత్‌రెడ్డి

# జన్మదిన వేడుకలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీలోని పి బీ ఆర్ హాస్పిటల్ ప్రముఖ చిన్న పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ పి.కృష్ణకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.మాజి జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పుల్లగూర్ల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ వి.వేణుపాల్ రెడ్డి,శేషారెడ్డి పెద్ద ఎత్తున బొల్లారం లోని ప్రముఖులు, అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు తో పెద్ద ఎత్తున శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి,ధను, సంగమేష్, మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఫోటోకు పూలమాలలు వేసి

## నివాళులు అర్పించిన పోలీస్ కమిషనర్ అనురాధ



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : భారత స్వతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరిస్తూ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళ వారం రోజున కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అనురాధ గాంధీజీ ఫోటోకు పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నేటి మన స్వాతంత్రం మన స్వేచ్ఛ ఆనాటి వీరుల అసమాన త్యాగఫలం, ఆ మహానుభావుల మహా ప్రసాదం, దేశ స్వాతంత్ర్య కొరకు త్యాగాలు చేసిన అమర వీరులకు మనం ఎల్లవేళలా స్మరిస్తూ వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ శ్రమించడమూ, సేవా దృక్పథమూ, ఆధ్యాత్మిక దృక్కోణమూ మన జీవితంలో ప్రధానాంశాలు అంశాలుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ అందె శ్రీనివాసరావు, అడిషనల్ డీసీపీ లా- ఆర్డర్ ఎస్ మల్లారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ ధరణి కుమార్, ప్రసాద్, ఏఓ యాదమ్మ, సూపరిండెంట్లు ఎస్.కె జమీల్ అలీ,మమ్మద్ ఆజాద్, మమ్మద్ ఫియాజుద్దీన్, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటిన సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు

## : నాగరాజు, భూమలింగం




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట పట్టణానికి చెందిన మహిళ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో ్ పాజిటివ్ రెండు యూనిట్ల బ్లడ్ అవసరం ఉన్నదని పోలీసులు మిత్రుల ద్వారా సమాచారం తెలుసుకున వన్ టౌన్ కానిస్టేబుళ్లు నాగరాజు, భూమలింగం వెంటనే స్పందించి మంగళ వారం రోజున సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న అతని ఆమె యొక్క కుటుంబ సభ్యులు అత్యవసరం సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన ఇరువురి కానిస్టేబుళ్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యా,వైజ్ఞానిక సదస్సును విజయవంతం చేయండి

## : టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగయ్య



రామాయంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టి పి టి ఎఫ్ ఆధ్వర్యం లో ఫిబ్రవరి 4 వ తేదీన జరిగే విద్యా సదస్సును విజయవంతం చేయాలని టి పి టి ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సంగయ్య,వెంకట్రంరెడ్డి మాట్లాడుతూ.రామాయంపేట, నిజాంపేట్ మండలం లోని వివిధ పాఠశాలలో పాల్గొని,విద్యా ,వైజ్ఞానిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అలాగే ఫిబ్రవరి 11,12 తేదీలలో ఖమ్మం లో జరిగే రాష్ట్ర ద్వితీయ మహా సభలలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట మండల అధ్యక్షులు,ప్రధానకార్యదర్శి రమేష్,మల్లేశం,నిజాంపేట్ అధ్యక్షులు కిరణ్,జిల్లా కౌన్సిలర్స్ సురేందర్,శ్రీనివాస్,యాదగిరి,రాష్ట్ర నాయకులు యాదగిరి,శశిధర్ లు పాల్గొన్నారు.

# మాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా...

# నివాళులర్పించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి





రామచంద్రపురం మేజర్ న్యూస్ : భారతి నగర్ డివిజన్ పరిధి లో మ్యాక్ సొసైటీ కాలనీ వద్ద మహాత్మ గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్పొరేటర్ మాట్లాడుతూ అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు గాంధీ అని అన్నారు . దేశానికి గాంధీ చేసిన సేవలను గుర్తుకు చేసుకున్నారు . ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరినీ ప్రభావితం చేసిన ఏకైక వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు.వారి తో మ్యాక్ సొసైటీ కాలనీ డైరెక్టర్లు,బి.అర్.ఎస్ మహిళ నాయకురాలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతికి నివాళులర్పించిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన ఎంపీపీ రవీందర్ గౌడ్... ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ రోజు మనం స్వేచ్ఛ స్వతంత్రంతో బతుకుతున్నాం అంటే దానికి కారణం మహనీయుడు మహాత్మాగాంధీని గుర్తు చేశారు బ్రిటిష్ పరిపాలనలో తనదైన శైలిలో అహింసా మార్గంలో స్వాతంత్రం తీసుకొచ్చి చరిత్రలో నిలిచిపోయిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు యువత మహాత్మా గాంధీ ఆదర్శంగా ఎంచుకొని మంచి మార్గంలో ముందడుగు వేయాలని యువతకు తెలిపారు. ఈ మహనీయుని వర్ధంతి జయంతి వేడుకలు భవిష్యత్తులో పిల్లలకు మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ రాములు సుధీర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్, యువనాయకులు కోరబోయిన నరేష్, కోటేష గౌడ్, సామాజిక సంఘ సేవకురాలు నీలం లత, ప్రవీణ్ స్వామి, మల్లేష్ యాదవ్, ప్రియాంక, నరేష్ చారి,అనిల్, సురేష్, అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెట్రోల్ పంపు యజమానులతో... సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ అనురాధ

సిద్దిపేట ప్రతినిధి,మేజర్ న్యూస్ : ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు (సేఫ్టీ మెజర్స్) గురించి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళ వారం రోజున పెట్రోల్ పంప్ యాజమానులతో సిపి అనురాధ సమీక్షా సమావేశం నిర్వహించారు. సిద్దిపేట పట్టణంలో ఉన్న పెట్రోల్ పంపుల గురించి మరియు నడుస్తున్న తీరు గురించి పెట్రోల్ పంపుల లో ఉన్న సేఫ్టీ మెజర్స్ గురించి పెట్రోల్ పంపు అసోసియేషన్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పెట్రోల్ పంపులు యజమానులు మరియు కార్మికులు బాటిల్స్ లలో పెట్రోల్/ డిజిల్ ఎవరికీ అమ్మ వద్దని తెలిపారు. పెట్రోల్ పంపు చుట్టూ ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎలా పనిచేస్తున్నాయో ప్రతిరోజు పరిశీలించాలన్నారు. రాత్రి సమయాల్లో లో పెట్రోల్ పంపు లలో ఎక్కువ మొత్తంలో డబ్బులు ఉంచ వద్దని ఈ మధ్యన అంత త్వరగా బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. బ్యాంకు కు డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు పెట్రోల్ పంపు ఆవరణలో సిగరెట్ ఇతర హానికర వస్తువులను వెలిగించ కుండా ఎప్పటికప్పుడు కార్మికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఎలాంటి ఇబ్బంది లేకుండా క్యూ లైన్ మెన్ టెన్ చేయాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా వివిధ డిపార్ట్మెంట్ వారు సూచించిన సేఫ్టీ మెజర్స్ తప్పకుండా పాటించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ గురించి అవగాహన కల్పించాలని సూచించారు. పెట్రోల్ పంపు ఆవరణలో సెల్ ఫోన్స్ మాట్లాడకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పెట్రోల్ పంపు ఆవరణలో ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పెట్రోల్ పంపు యజమానులకు తగు సూచనలు సలహాలు చేసినారు. వాహన యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రతి పెట్రోల్ పంపులు సూచనలు చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పెట్రోల్ పంప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేష్, ఉపాధ్యక్షులు రాజ నరేందర్, రేఖ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ రమేష్, మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నందిగామ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

రామాయపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో మంగళవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ గౌడ్, ఏఎస్ఐ జయపాల్ రెడ్డి,ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా అంటరానితనం కుల వివక్ష హోటలలో రెండు గ్లాసుల పద్ధతి దేవాలయాల ప్రవేశం లో ఆటంకాలు ఉన్న సమస్యలు ఉన్న మా దృష్టికి తేవాలన్నారు. గ్రామంలో పౌరులకు ఏవైనా వివక్ష లాంటి సమస్యలు ఎదురైన సంబంధిత అధికారులకు తెలియజేస్తూ చట్టపరమైన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం గాంధీ వర్ధంతి అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా అమరవీరుల స్మరించుకొని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీసురేష్,హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్,లద్ద రాజగోపాల్,కార్యదర్శిఆరిఫ్ హుస్సేన్, హెడ్ కానిస్టేబుల్ సునీత, కానిస్టేబుల్ విజయ్,రజాక్,డిబిఎఫ్ జిల్లా నాయకులు సంజీవ్,నాగరాజు,అంగన్వాడి టీచర్లు, ఫీల్డ్అసిస్టెంట్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జాతి పిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు

జిన్నారం మేజర్ న్యూస్:జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బొల్లారంలోని గాంధీ విగ్రహానికి బొల్లారం మున్సిపల్ చైర్మెన్ కొలన్ రోజా బాల్ రెడ్డి, కమిషనర్ సంగారెడ్డి లతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మెన్ కొలన్ రోజా బాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ పరిపాలనలో తనదైన శైలితో అహింసా మార్గంలో స్వతంత్రం తీసుకొచ్చి చరిత్రలో నిలిచిపోయిన గొప్ప మహనీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీధర్, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, రఘు, మహేందర్ రెడ్డి, పురపాలక సంఘం పాలకవర్గం,తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కార్పొరేటర్ పుష్పం నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : మన జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా పుష్పనగేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రామచంద్రపురం శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ బాలవిహార్ పార్క్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించిన కార్పొరేటర్.వారితో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,ఎఎంసి డైరెక్టర్ ఐలాపురం ఐలేష్,సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్,మహేందర్ రెడ్డి,ఎల్మర్తి మల్లేష్,నయీమ్,బల్ల నర్సింగ్,గడ్డం కుమార్,కవలి శ్రీరాములు,బుల్లా అశోక్,రాగం యాదయ్య,రాములు యాదవ్,నంద రెడ్డి,రవి,భూషణం,బైకాన్ నవీన్,చాకలి నర్సింహా,పుర్ర సురేందర్,విజయలక్ష్మి,అశ్విని,నాయుడు,బాలయ్య తదితరులు.



# ఆరూరు గ్రామంలో గాంధీ వర్ధంతి కార్యక్రమం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని ఆరూరు గ్రామంలో సర్పంచ్ మధు అధ్వర్యంలో గాంధీ వర్ధంతి పురస్కరించుకొని గ్రామ పంచాయతీ ఆఫీస్ లో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మధు మాట్లాడుతూ నేటి యువత గాంధీజీ ఆశయాలను దృష్టిలో పెట్టుకొని నడవాలన్నారు. సత్యమేవ జయతే అహింసా మార్గంనే ఎన్నుకోవాలి అన్నారు. స్వాతంత్రోద్యమంలో ముఖ్యంగా గాంధీజీ కీలక పాత్ర వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, ప్రసాద్, నవీన్, విటల్, అనంతి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం ఆర్ఐ జయప్రకాష్ నారాయణ



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం పరిధిలోని కాజిపల్లి గ్రామంలో 181 సర్వే నెంబర్ లో కొందరు వ్యక్తులు చేపట్టిన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు మంగళవారం చర్యలు చేపట్టారు. 181 సర్వే నెంబర్ లో అక్రమ నిర్మాణాల పై స్థానికుల ఫిర్యాదు మేరకు జిన్నారం తాసిల్దార్ రవికుమార్ ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాలు కూల్చివేయడం జరిగింది. ఆర్ఐ జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని ఎవరు అక్రమించేందుకు ప్రయత్నం చేసిన ప్రయత్నించినా ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ప్రభుత్వ భూముల స్థలాలను పరిశీలించిన ఆర్డిఓ డిపిఓలు

## సర్వే నంబర్ 1లో అక్రమనల తొలగింపుకు ఆదేశాలు : మెదక్ జిల్లా ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్..



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట పట్టణ శివారులోని సర్వే నంబర్ 1 258.. 238. లోని ప్రభుత్వ స్థలాలను మెదక్ జిల్లా ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ డిపిఓ సాయి బాబాలు సోమవారం పరిశీలించారు... . ఈ సందర్భంగా గతంలో సర్వేనెంబర్ 1 లో సర్వే చేసిన మ్యాప్ ప్రకారం. అందులో మోడల్ స్కూల్ వద్ద అక్రమణం జరిగితే వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.. ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నారని విషయం తెలియడంతో ఈ స్థలాలను పరిశీలించామన్నారు.. జీవో నెంబర్ 58 59లలో నకిలీ సర్టిఫికెట్లు పేరు పెట్టుకున్న వారిని వెరిఫికేషన్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.. ప్రభుత్వ స్థలాలను అక్రమించిన భూములను వెంటనే రికవరీ చేయాలని ప్రజలు అధికారులకు విన్నవించుకున్నారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గ్రేసీ బాయ్ ఎంపీడీవో రఫిక్ నన్నిసా .. పేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు నాయకులు ఆర్యన్ సంతోష్ కుమార్. రాజేందర్ గౌడ్ . దాచ సంఘమేశ్వర్.. దేవేందర్.. సంగప్ప.. మాణిక్యం గంగారెడ్డి మల్గొండ చంద్రశేఖర్.. అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు..

# గ్రామస్థాయి నుంచి బిజెపి పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలి

## కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : గ్రామస్థాయి నుంచి భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ ఇంచార్జ్ కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు.. మంగళవారం సాయంత్రం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను గ్రామాలలో ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు.. జహీరాబాద్ పార్లమెంటుపై భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ ప్రభాది బద్దం మహిపాల్ రెడ్డి.. నారాయణఖేడ్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ సంగప్ప..మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గద్దం శ్రీనివాస్ ..పేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ నియోజకవర్గం నాయకులు రజనీకాంత్.. పట్నం మాణిక్యం.. మండల నాయకులు శ్రావణ్ కుమార్.. బుగుడాల కృష్ణ.. మంగలి కృష్ణ అనిల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక ప్రయోగ పరీక్షల సన్నాక సమావేశం

## డిపార్ట్మెంట్ అధికారులు శిక్షణ కార్యక్రమం పాల్గొన్న నోడల్ అధికారి





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో, వార్షిక ప్రయోగ పరీక్షల సన్నాక సమావేశం నేడు బాలుర జూనియర్ కళాశాలలో జరిగినది .ఇందులో 35 పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లు ,డిపార్ట్మెంట్ అధికారులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో నోడల్ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి కావలసిన సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షణ కమిటీ సభ్యులు శశిధర్ అశోక్ , ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం నరేందర్ , మధుసూదన్ రావు ,అవినాష్ రెడ్డి నరసింహులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

## – వ్యవసాయ అధికారి విజయ రత్న



అందోల్ మేజర్ న్యూస్ : రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని జోగిపేట వ్యవసాయ శాఖ అధికారిని విజయరత్న సూచించారు. మంగళవారం జోగిపేట పట్టణంలోని ఫర్టిలైజర్ దుకాణాలను అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. దుకాణంలోని విత్తనాల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులను అమ్మితే సంబంధిత ఫర్టిలైజర్ దుకాణ యజమాని పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫర్టిలైజర్ దుకాణ యజమానులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆమె సూచించారు.

# పెండింగ్ పనులు పూర్తి చేయాలి

## : జడ్పీ చైర్మన్ హైమలత శేఖర్ గౌడ్.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక జడ్పీ కార్యలయం లో మంగళవారం 7 వ స్థాయి సంఘం సమావేశం జడ్పీ చైర్మన్ అద్యక్షన సమీక్ష సమావేశం జరిగింది .స్థాయి సంఘం సమావేశం లో మెదక్ ఎమ్మెల్యే డా:మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు . ఈ సందర్బంగా జెడ్ పి చైర్మన్ మాట్లాడుతూ జిల్లా లో పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలి అని అన్నారు.రహదారులు, భవనలు ,మిషన్ భగీరథ,విద్యుత్ శక్తి, నీటిపారుదల,పంచాయత్ రాజ్ ,రవాణా శాఖ ,ముఖ్య ప్రణాళిక ,ఇతర అభివృద్ధి అంశాలతో సమీక్ష సమావేశం లో చర్చించి నిర్ణయం తీసుకున్నారు .మెదక్ ఎమ్మెల్యే డా: మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగ పడే పనులు పూర్తి చేయాలి అని ,నియోజక వర్గంలో లో ఎలాంటి సమస్యలు ఉండకూడదన్నరు. అధికారులతో పనుల వివరాలు , అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ పనులు ఎప్పటి లోపు పూర్తి చేస్తారో చెప్పాలని అధికారులను అదేశించారు.ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిదులు, జెడ్పి సీఈఓ శైలేష్,జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రసమయిని విమర్శిస్తే సహించం

## –కాంగ్రెస్ నాయకుల వాక్యాలు అర్ధరహితం



బెజ్జంకి,సూర్యన్యూస్: మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ను కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తే సహించేది లేదని బీఆర్ ఎస్ పార్టీ శ్రేణులు హెచ్చరించారు.మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ నిన్న పత్రికా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పై చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమైనవని అవగాహన లేని మాటలని మండిపడ్డారు.మానకొండూరు నియోజకవర్గాన్ని అభివృద్ధికి సూచికగా నిలిపిన రసమయి బాలకిషన్ కు ప్రజలలో ఉన్న ఆదరణ, అభిమానాలను కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేక అసత్య ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలుపరచకుండా ప్రజలను మభ్యపెట్టడానికి కాలయాపన చేస్తున్నారని. చిత్తశుద్ధితో ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని ఎద్దేవా చేశారు.ప్రజా నాయకుడైన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ హన్మాండ్ల లక్ష్మారెడ్డి,నాయకులు లింగాల లక్ష్మణ్,కచ్చు రాజయ్య,బోనగిరి శ్రీనివాస్,దీటి బాలసర్సు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఆర్ఓ త్రాగునీరు ప్రారంభం



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని తోటపల్లి ప్రభుత్వోన్నత పాఠశాలలో జ్యోతిష్మతి విద్యాసంస్థల అధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్ఓ త్రాగునీరును సర్పంచ్ బోయినిపల్లి నర్సింగ రావు మంగళవారం ప్రారంభించారు.కార్యక్రమంలో పాఠశాల బోధన సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలకు ఆస్కారం ఉన్న పలు అంశాలను వెంటనే రద్దు చేయాలి

- అభివృద్ధి పనులను పక్కన పెట్టి అక్రమాల అంశాలను పెట్టారు
- చెర్ పర్సన్ అవినీతిని గుట్టు రట్టు చేస్తాం
- వైస్ చైర్ పర్సన్ దీప నర్సింహులు వెల్లడి


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్స్.

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 30)ః తాండూరు మున్సిపల్ కు సంబందించి చైర్ పర్సన్ స్వప్న అభివృద్ధి పనులకు సంబంధించిన పనులను పక్కన పెట్టి అవినీతి అక్రమాలకు ఆస్కారం ఉన్న పనులను మున్సిపల్ ఎజెండాలో పెట్టారు అని తాండూరు మున్సిపల్ లోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్స్ మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం నాడు వారు పట్టణంలోని తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీప నర్సింహులు మాట్లాడుతూ... అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలను ఎజెండాలో పెట్టకుండా చేర్మన్ తమ పర్సనల్ ఎజెండాను తయారు చేసుకొని ఎజెండాలో పెట్టారు అని అన్నారు. మున్సిపల్ కు చెందిన కౌన్సిలర్స్ ను సంప్రదించకుండా అవినీతి అక్రమాలకు ఆస్కారం ఉన్న పనులను ఎజెండాలో పెట్టారని ఆమె మండిపడ్డారు. గతంలో మెజార్టీ సభ్యులు వ్యతిరేకించిన అంశాలనే మళ్ళీ ఎజెండాలో పెట్టారు అని అన్నారు. ప్రజలకు ఏలాంటి ఉపయోగం లేని పనులను పెట్టడం దారుణం అని అన్నారు. ఇప్పుడు సమ్మర్ సీజన్ ప్రారంభం ఐనది అని అందుకు చేపట్టవలసిన పనులను పెట్టకుండా గ్రీన్ బడ్జెట్ కింద ఇతర అంశాలను పెట్టారు అని ఆమె అన్నారు.పార్క్ ల అభివృద్ధి పేరిట పనులు పెడుతూ అక్రమాలకు పాల్పడలని చూస్తున్నారు అని అన్నారు. మున్సిపల్ పరిధిలోకి రాని కొకట్ గ్రామ పంచాయతీలోకి వచ్చే పార్క్ కు నిధులు పెట్టడం ఏమిటి అని అన్నారు. ఉన్నా పాకింగ్ మెషీన్ లకు పని లేదు అని మళ్ళీ కొత్తగా కొనాలని చూడడం ఏమిటి అని అన్నారు చెర్మన్ పెట్టిన సింగిల్ ఎజెండాను ఒప్పుకోము అని అన్నారు. అవినీతి అక్రమాలను ఒప్పుకొని అని చెప్పే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఈ విషయలపై దృష్టి పెట్టాలి అని పలువురు కౌన్సిలర్స్ పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలొ కౌన్సిలర్స్ శ్రీనివాస్ రెడ్డి,రఘు,ఆసిఫ్,సిందుజా గౌడ్, ముక్తార్ నజ్,శోబరాణి తొపాటు బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ అప్పు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత హిందూ సమాజం ఆధ్వర్యంలో శ్రీశైలంకు గోవు మహాపాదయాత్ర శివదీక్ష...

## గురు స్వాములు చెన్నయ్య ముదిరాజ్, కృష్ణయ్య యాదవ్


శ్రీశైలం గోవు మహా పాదయాత్ర పోస్టర్ విడుదల చేస్తున్న శివ స్వాములు.

కుల్కచర్ల, మేజర్ న్యూస్(జనవరి30):హిందూ బంధువులందరికీ కూడాగోవులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలనిశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో మండల కేంద్రం నుండి శ్రీశైలం వరకు గోవు మహాపాద యాత్ర నిర్వహిస్తున్నట్లు శివదీక్ష గురు స్వాములు చెన్నయ్య ముదిరాజ్, కృష్ణయ్య యాదవులు తెలిపారు. మండల కేంద్రంలో గోవు మహా పాదయాత్ర గోడపత్రిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ నెల 31 వ తారీకు నుండి పరిగి మండలం సైదుపల్లి గ్రామం నుండి గోవు మహా పాదయాత్ర బయలుదేరి కుల్కచర్ల మండల కేంద్రంలో అఖిల భారత హిందూ సమాజం ఆధ్వర్యంలో శ్రీశైల మల్లికార్జున స్వామి వద్దకు బయలుదేరిన గోవు మహా పాదయాత్రకు ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను కొనసాగిస్తామని వారు తెలిపారు. గో పాదయాత్రకు శివదీక్ష స్వాములు అందరూ కూడా భారీగా తరలిరావాలని వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బసవరాజు, రఘు, పెంటయ్య,కృష్ణయ్య, భీమయ్య,రాజు,శ్రవణ్ కుమార్,శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం సర్పంచులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది

- ఎంపీపీ రజితరాజమల్లారెడ్డి
- వాహనదారులనిర్లక్ష్యం వల్ల109 మంది మృతి : ట్రాఫిక్ ఏసీపీ కడారు వెంకట్ రెడ్డి
- అధికారులు సీట్ బెల్ట్ పెట్టుకుని సెల్ఫీ పంపండి : తహసీల్దార్ శైలజ



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 30) :ప్రజలు, పాలకులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే సత్ఫలితాలు పొందుతామని మేడ్చల్ మండల ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లా రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లా రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత ప్రభుత్వం సర్పంచులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందని అన్నారు. ఆ స్వేచ్ఛతోనే గత ప్రభుత్వంలో సర్పంచులు తమ గ్రామాలను సకల సౌకర్యాలతో తీర్చిదిద్దారని గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు గ్రామాలలో ప్రతి ఒక్కరికి అందేలా సర్పంచులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. దేశ, రాష్ట్ర రాజకీయాలు చేయవచ్చని కానీ గ్రామ రాజకీయాలు చేయాలంటే ఎంతో ఓపిక కావాలన్నారు. గ్రామాల్లో ఆధిపత్య పోరుకు స్వస్తి పలికాలని సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు కలిసి పని చేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని సూచించారు. అనంతరం మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ కడారు వెంకటరెడ్డి ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం ద్వారా దృశ్యాల రూపంలో ప్రమాదాలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో చూపించారు. ఈ సందర్భంగా ఏసీపీ కడారు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, వారి నిర్లక్ష్యం కారణంగానే గత సంవత్సరం109 మంది మృతి చెందారని తెలిపారు. బ్రతుకుతెరువు కోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ పని చేసుకుంటూ రోడ్డు దాటే సమయంలో, యూటర్న్ తీసుకునే సమయంలో, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వల్ల జరిగే చిన్న చిన్న నిర్లక్ష్యాల వల్ల వారి భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా వారి కుటుంబానికి తీరని మనోవేదనను మిగిలుస్తున్నారని ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మేడ్చల్ మండల తహసీల్దార్ శైలజ మాట్లాడుతూ ఇక్కడున్న అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు ఎవరెవరు వారు నడిపే వాహనాలలో సీట్ బెల్ట్ పెట్టుకుంటారో లేదో తెలియదు కానీ నేను మాత్రం సీటు బెల్టు ఇప్పటివరకు పెట్టుకోలేదు కాబట్టి ఇకనుంచి నేను సీట్ బెల్ట్ ధరిస్తాను నాతో పాటు మీరు, మనమందరం కుటుంబం కోసం కష్టపడుతున్నాం కాబట్టి మీ కుటుంబ సభ్యుల కోసమైనా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని అలాంటప్పుడే ఈ రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. కావున ప్రతి ఒక్కరూ ఇకనుంచి అధికారులు సీట్ బెల్ట్ పెట్టుకుని సెల్ఫీ పంపాలని ఆమె కోరారు. దీంతోపాటు నేషనల్ బెనిఫిట్ స్కీం ద్వారా కుటుంబాన్ని పోషించే వ్యక్తికి అనుకోని ప్రమాదం జరిగి మరణించినట్లయితే వారు దరఖాస్తు చేసుకుంటే మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులకు



రూ.50 వేలు అందిస్తామని దీంతోపాటు హిట్ అండ్ రన్ కేసులో కుటుంబాన్ని పోషించే వ్యక్తికి ప్రమాదం జరిగి మరణించినట్లయితే ఆ వ్యక్తి కుటుంబ సభ్యులకు రూ.50 వేల నుంచి రూ.లక్ష అందిస్తామని ఇందుకు పోలీస్ శాఖ నుంచి ఎఫ్ఐఆర్ కాపీతో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అమ్మగారి శైలజ, సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమ్మగారి విజయనందరెడ్డి, మండల అభివృద్ధి అధికారిని జె.పద్మావతి, వ్యవసాయ అధికారిని అర్చన, వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, పిఎసిఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రుక్సానాయూనిఫాష, సర్పంచులు డబిల్ పూర్ గ్రామ సర్పంచ్ వీర్లపల్లి గీతాభాగ్యరెడ్డి, రాయిలాపూర్ సర్పంచ్ మెట్టు నర్మదాగోపాల్ రెడ్డి, కోనాయిపల్లి సర్పంచ్ గుంటి శేఖర్, మైసిరెడ్డిపల్లి సర్పంచ్ మల్లిగారి కరుణాకర్, నూతన్ కల్ గ్రామ సర్పంచ్ చిన్నొల్ల కవితజీవన్, లింగాపూర్ గ్రామ సర్పంచ్ లక్ష్మీ సంజీవయ్య, సోమారం రణమల్ల కరుణాకర్ రెడ్డి, మునీరాబాద్ గ్రామ సర్పంచ్ చిట్టిమిల్లా గణేష్, రావల్ కోల్ సర్పంచ్ రాజబోయిన మహేష్, రాజ బొల్లారం తండా సర్పంచ్ మాలోత్ మంగ్యా నాయక్లతో పాటు ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంపై అవగాహన



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 30): ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంపై ఓటర్లకు రెవెన్యూ అధికారులు అవగాహన కల్పించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్లకు నమూనా ఓటింగ్ యంత్రం (ఈవీఎం)పై కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్లు పని చేసే విధానంపై వివరించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ ఈవీఎంలపై ఓటర్లకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు స్వయంగా ఓటు వేసి అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు డెమో ఈవీఎంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బీ.విజయ్కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మైలారం నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం


పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 30)ః మండల పరిధిలోని మైలారం గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని మంగళవారం సర్పంచ్ బాబ్యా నాయక్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ విజయలక్ష్మి, హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్ కుమార్,మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు దేవేందర్,స్థల దాత నవాబ్ మీర్ సాజిద్ అలీ ఖాన్,ఎంపీడీవో చెన్నారెడ్డి, ఎంపీఓ షఫీఉల్లాఖాన్, పంచాయతీ కార్యదర్శి మమత, ఉప సర్పంచ్ పి.వెంకటేశం, వడ్ల నందు, యూనూస్, ప్రభాకర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, ఎంపీటీసీ రవి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా అందరి బాధ్యత

: ఎస్ ఐ చంద్రమోహన్



జగదేవపూర్, మేజర్ న్యూస్ : రోడ్డు భద్రతా అందరి బాధ్యత అని జగదేవపూర్ ఎస్ ఐ చంద్రమోహన్ అన్నారు. ఈ సందర్భంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జగదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అలిరాజపేట గ్రామ శివారు మూలమలుపు రోడ్డు వద్ద ముండ్ల పొదలు పిచ్చి చెట్లు విపరీతంగా పెరిగినందున రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మంగళవారం రోజున జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్, అలిరాజపేట స్థానిక సర్పంచ్ లక్ష్మి చంద్రశేఖర్, సందర్శించి వారి సహకారంతో మూల మలుపు వద్ద ఉన్న చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

-వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందిందంటూ హాస్పిటల్ లో బంధువుల ధర్నా
- సిద్దిపేటలోని ప్రైమ్ కేర్ హాస్పిటల్లో ఘటన




సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన సిద్దిపేట పట్టణంలోని ప్రైమ్ కేర్ హాస్పిటల్ లో చోటుచేసుకుంది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.... బెజ్జంకి మండలం దేవక్కపల్లి గ్రామానికి చెందిన రాజేశ్వరి (40) గత కొద్ది రోజులుగా కిడ్నీలో రాళ్లు రావడంతో అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతుంది. ఈ క్రమంలో సిద్దిపేట పట్టణంలోని ప్రైమ్ కేర్ హాస్పిటల్ లో చికిత్స కోసం సోమవారం రాత్రి జాయిన్ అయింది. సోమవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఆమెను ఆపరేషన్ కోసం తీసుకెళ్లిన వైద్యులు ఒంటి గంటన్నర ప్రాంతంలో హార్ట్ ఎటాక్ వచ్చిందని, వేరే హాస్పిటల్ కు తీసుకువెళ్లాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ క్రమంలో ఆమె మృతి చెందడంతో బంధువులు ఆపరేషన్ విఫలం కావడంతోనే మరణించింది అంటూ, ఆసుపత్రిలో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. వివరాలు తెలుసుకున్న సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు అక్కడికి చేరుకొని బాధితులకు నచ్చజెప్పారు. కాగా హాస్పిటల్ సిబ్బందితో బంధువులు రాజీకుదుర్చుకొని శవాన్ని స్వగ్రామానికి తీసుకువెళ్లారు. ఈ విషయమై హాస్పిటల్ డాక్టర్లను సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

# జాతీయ పురస్కారానికి ఎంపికైన బొర్ర సురేశ్



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామానికి చెందిన స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్ర సురేశ్ కుమార్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జాతీయ పురస్కారానికి ఎంపికైనట్టు మంగళవారం బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ఫిబ్రవరి 11న అంద్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో నిర్వహించనున్న దక్షిణ భారత బహుజన రచయితల సమావేశంలో సురేశ్ కుమార్ కు పురస్కారం ప్రధానం చేయనున్నట్టు నల్లా రాధాకృష్ణ తెలిపారు.జాతీయ పురస్కారానికి ఎంపికైన సురేశ్ కుమార్ ను మండలంలోని స్వేరోస్ సభ్యులు అభినందనలు తెలిపారు.

# దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులకు ఘనంగా సన్మానం



కొండపాక మేజర్ న్యూస్ : ఈనెల 31 తో సర్పంచుల పదవీకాలం ఉండడంతో ఉమ్మడి కొండపాక మండల సర్పంచ్లకు ఉమ్మడి డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచ్లను ఘనంగా సన్మానించారు మంగళవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి డిసిసిబి చైర్మన్ దేవేందర్ రెడ్డి మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ముఖ్య అతిథులకు హాజరై వారిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు కలసికట్టుగా ప్రచారం చేసి మెదక్ ఎంపీ సీటును కైవసం చేసుకోవాలని వారు సూచించారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వకపోవడం వల్లనే రాష్టము అభివృద్ధి కాలేకపోయిందని అందుకే మన బీఆర్ఎస్ ఎంపీలను అందరూ కృషిచేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ చేసిన అభివృద్ధి కొన్ని వందల సంవత్సరాలు గుర్తుండేలా అభివృద్ధి చేశారని వారు తెలిపారు గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు పెన్షన్లు ఇవ్వడంలో అవకతవకలు జరిగాయని అట్టి పొరపాటు వల్లే పార్టీ ఒకటవిపాలైందని ఇలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి ఒక్కరం సహకరించాలని వారన్నారు కెసిఆర్ అధికారంలోకి రాగానే రాష్టంలో నూతన జిల్లాలను మండలాలను ఏర్పాటు చేసి కలెక్టర్ పోలీస్ కమిషనర్ కార్యాలయాలను ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్కే దక్కిందని అన్నారు గత ప్రభుత్వాలలో గ్రామాల్లో మంచినీళ్లు లేక ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతి ఇంటికి తాగునీరు అందించారని వారు తెలిపారు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి మంత్రులకు సానుకూలత లేదని ఇప్పటికీ విభేదాలతోనే కాంగ్రెస్ పార్టీ ముళ్ళ మీద నడక లాగానే కొనసాగుతుందని వారు ఎద్దేవా చేశారు వచ్చే పార్లమెంటు ఎన్నికలలో గజ్వేల్ అసెంబ్లీ నుండే అభ్యర్థిని కేటాయించాలని పార్టీ అధిష్టానానికి తీసుకువెళ్లామని వారు ఆదేశిస్తే మెదక్ ఎంపీ గా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారని ప్రతాపరెడ్డి తెలిపారు అనంతరం మండలంలోని సర్పంచ్లను శాలువాతో సత్కరించి మెమొంటోలను అందజేసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగళ్ల సుగుణ దుర్గయ్య ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు చింతల సాయిబాబా సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి మహాదేవ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు చిట్టి మాధురి ఉపాధ్యక్షులు కోల శ్రీనివాస్ కోలా సద్గుణ మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టువ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

తీగుల్ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్



జగదేవపూర్: మేజర్ న్యూస్ : కుష్టు వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ప్రతీఒక్కరు నివారణకు చర్యలు తీసుకోవాలని తిగుల్ సర్పంచ్ భాను ప్రకాష్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టి వ్యాధి నిర్మూలన కోసం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టి వ్యాధి గల లక్షణాలను వివరించారు. ఎలాంటి మచ్చలు ఉన్న వెంటనే దగ్గరలో ఉన్న వైద్యులను సంప్రదించాలని కోరారు. కుష్టివ్యాధి నివారణకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. 12 రోజులపాటు కుష్టివ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్ ఉప సర్పంచ్ ఐలయ్య, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షునిగా రాజకుమార్



కొండపాక మేజర్ న్యూస్ : కుకునూరు పల్లి మండల నాయి బ్రాహ్మణ పంటల అధ్యక్షులుగా న్యాల పోగుల రాజ్ కుమార్ ఎన్నికయ్యారు మంగళవారం మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ నూతన కార్యవర్గాన్ని బ్రాహ్మణ సేవా సంఘం భవనంలో నిర్వహించారు ఉపాధ్యక్షులుగా పయ్యావుల సంజు ప్రధాన కార్యదర్శిగా నేలపోగుల కరుణాకర్ కోశాధికారిగా హరీష్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా అధ్యక్షులు రాజకుమార్ మాట్లాడుతూ మాపై పెట్టిన నమ్మకం వాము చేయకుండా తమ వంతుగా ప్రతి ఒక్కరికి న్యాయం చేసేలా కృషి చేస్తామని అన్నారు ఈ అవకాశం కల్పించిన కుల పెద్దలకి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు సంఘు అభివృద్ధి కోసం శక్తి వాంఛన లేకుండా కృషి చేస్తామని సంఘు సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు

# గోల్డ్ మెడల్ సాధించిన చిన్నారిని అభినందించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని ఖాసీంపూర్ తాండ గ్రామానికి చెందిన గూగులోత్ కుమారి బాయి చిన్నారి రామాయంపేట కోమటిపల్లి కెజివిబి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కుమారి భాయి 2వ ఇంటర్నేషనల్ ఛాంపియన్ షిప్ లో మొదటి బహుమతి తో పాటు గోల్డ్ మెడల్ సాధించిన చిన్నారిని మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు, చిన్నారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దాత్రిక మారుతి,అకుల బాలయ్య,పంజా బాబు,గోపాల్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.